క్లుప్తంగా

అమ్మవారిని దర్శించుకున్న తలారి, రాజీవ్‌కృష్ణ



ఊనగట్లలో పుంతలో ముసలమ్మ వారిని దర్శించుకున్న తలారి, రాజీవ్‌కృష్ణ

చాగల్లు: ఊనగట్ల గ్రామంలోని పుంతలో ముసలమ్మ అనే కనకమహాలక్ష్మి అమ్మవారిని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్.రాజీవ్ కృష్ణ గురువారం దర్శించుకుని పూజలు చేశారు. ఏటా ఉగాది సందర్భంగా అమ్మవారి ఉత్సవాలు భారీ ఎత్తున నిర్వహించడం అభినందనీయం అని వారిద్దరూ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా వెంకట్రావు, ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ గారపాటి విజయదుర్గ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్తు సరాఫరాకు అంతరాయం

ఉండ్రాజవరం: చెట్లకొమ్మల నరికివేత, వార్షిక మరమ్మతుల కోసం మండలంలోని పాలంగి, మోర్త, దమ్మెన్ను, వేలివెన్ను, కాల్దారి గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్తు సరాఫరా నిలిపి వేయనున్నట్టు ట్రాన్స్‌కో నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు గురువారం తెలిపారు. కావున ఆయా గ్రామాల గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిడదవోలు మండలంలో..

నిడదవోలు రూరల్: పురుషోత్తపల్లి, బసివిరెడ్డిపేట సబ్ స్టేషన్లలో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ మండలంలోని డి.ముప్పవరం, జీడిగుంట, కలవచర్ల, అట్లపాడు, సమిశ్రగూడెం గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తామని ట్రాన్స్‌కో ఈఈ బి.వీరభద్రరావు గురువారం తెలిపారు. వ్యవసాయ విద్యుత్తు కనెక్షలకు ఉదయం 4 నుంచి 7 గంటల వరకూ, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ రెండు విడతలుగా విద్యుత్తును సరఫరా చేస్తామన్నారు.

పెరవలి: మండలంలోని కానూరు విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధిలోని నడుపల్లి, కానూరు, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు గ్రామాలకు శుక్ర, శనివారాల్లో ఉదయం 7 నుంచి 11.30 వరకూ విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తామని ట్రాన్స్‌కో ఈఈ వీరభద్రరావు తెలిపారు. అలాగే పెరవలి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నాడు ఉదయం 7 నుంచి 10.30 గంటల వరకూ సరఫరాను నిలిపివేస్తామన్నారు.

నల్లజర్ల మండలంలో..

నల్లజర్ల: చెట్ల కొమ్మలు నరికే నిమిత్తం, విద్యుత్తు సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల కోసం మండలంలోని దూబచర్ల, ఘంటావారిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఉదయం ఏడు నుంచి 11 గంటల వరకూ విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేస్తామని ట్రాన్స్‌కో నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు తెలిపారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ సీజ్

నిడదవోలు రూరల్: గోదావరి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు సమిశ్రగూడెం ఎస్సై రమేష్ గురువారం తెలిపారు. కొవ్వూరు మండలం మద్దూరులంకకు చెందిన గోటేటి లక్ష్మణరావు ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా సమిశ్రగూడెం పెట్రోల్ బంక్ సమీపంలో అరెస్ట్ చేసి, క్వారీ లారీని కూడా సీజ్ చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు.

బాబు మాయమాటలు నమ్మొద్దు

- నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు
- రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరితో కలసి ప్రచారం
- దమ్మెన్ను, మోర్త గ్రామాల్లో ఘన స్వాగతం



మోర్త ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సర్పంచ్ చిటికెన సుజని స్వాగతం

ఉండ్రాజవరం: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడి మాయమాటలు, బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి. శ్రీనివాస్ నాయుడు ప్రజలకు సూచించారు. ఆ పార్టీ రాజమహేంద్రవరం లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌తో కలసి ఆయన గురువారం మండలంలోని దమ్మెన్ను, మోర్త గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014లో చంద్రబాబు 600 హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిలో ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. తాము ఈ ఐదేళ్లూ నిత్యం ప్రజల మధ్యే ఉన్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గడపకూ వెళ్లి ప్రజా సమస్యలను, వారికి పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని పరిష్కరించామన్నారు. తన హయంలో నియోజవర్గం ప్రశాంతంగా ఉందని, ఎటువంటి అవినీతి కార్యక్రమాలకు పాల్పడలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, బెడ్‌పై ఉన్న రోగులకు వలంటీర్లు ప్రతి నెలా ఇంటి వద్దే పింఛన్లు అందించారన్నారు. అది చూసి ఓర్వలేని చంద్రబాబు తన అనుచరులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వృద్ధులు, దివ్యాంగులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఈ ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, సర్పంచులు గుర్లజర్ల సత్యనారాయణ, చిటికెన సుజని, ఎంపీటీసీ సభ్యులు గెడ్డం రామకృష్ణ, జానీ నాగలక్ష్మి, వెలగెట్ల రాణి, వైస్ ప్రెసిడెంట్ దాపర్తి రాంసందీప్, ఈడ్పుగంటి వెంకట సుబ్బారావు, తిరుగు సూర్యనారాయణ, శ్రీని మురళీకృష్ణ, జొన్నా రాజు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా.. అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- పలు వార్డుల్లో విస్తృతంగా ఇంటింటా ప్రచారం



15వ వార్డులో ఇంటింటా ప్రచారంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావు

కొవ్వూరు: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న వైఎస్సార్ సీపీని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ఆ పార్టీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని 15, 20, 22 వార్డుల్లో గురువారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి మేలు చేకూరుతుందన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ మేలు చేకూరుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. నిరంతరం తాను ప్రజలందరికీ అందుబాటులో ఉండే వ్యక్తినని తనకు మళ్లీ ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, కౌన్సిలర్లు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, కంఠమణి రమేష్, పతివాడ నాగమణి, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, నాయకులు సుంకర రాయుడు, మాసా ఆనంద్, బోడపాటి హనుమంతరావు, చొప్పా అప్పలనాయుడు, కవల నాగేశ్వరరావు, మరపట్ల శ్రీనివాస్, జలాది రవికుమార్, పార్టీ చాగల్లు మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, చిట్టూరి అన్నవరం, గంగాధర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్‌కు రెండు కళ్లు



సాగిపాడులో టీడీపీ, జనసేనల నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మంత్రి తానేటి వనిత

- హోం మంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత
- పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం

గోపాలపురం: అభివృద్ధి, సంక్షేమం అనేవి రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర హోం మంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత అన్నారు. మండలంలోని సాగిపాడు, దొండపూడి, ఆర్ అండ్ ఆర్ కాలనీ, నరసన్నపాలెం, రాజంపాలెం, గంగోలు గ్రామాల్లో గురువారం మంత్రి వనిత పార్టీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి సొంతింటి ఆడపడుచులా పని చేస్తానని ఓటర్లుకు మంత్రి హామీ ఇచ్చారు. రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు ఒక ఓటు, తనకు ఒక ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విన్నవించారు. ప్రచారంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, ఆచంట అనసూయ, సర్పంచులు మల్లిపూడి అచ్చిబాబు, కురుకూరి ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు మారాజు రాజేష్, నాయకులు కాసాని సోమరాజు, ఎస్‌కె వల్లీ ,పోల్నాటి సురేష్, బొమ్మా మురళి పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనల నుంచి 50 మంది చేరిక

మండలంలోని సాగుపాడు గ్రామంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నుంచి సుమారు 50 మంది కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. మంత్రి తానేటి వనిత ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఈ గ్రామంలో పర్యటించారు. పీవీవీ ప్రసాద్ సమక్షంలో రామాలయం, చర్చివీధిలకు చెందిన 12 కుటుంబాలకు చెందిన వారంతా వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మంత్రి తానేటి వనిత పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కోటిచుక్కల నరేష్, బుర్రి శ్రీనివాస్, దూళి వేములయ్య, సంసాని రాంబాబుల నాయకంత్వోంలో 50 మంది కార్యకర్తలు పార్టీలోకి చేరారు.

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు



ఊనగట్లలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన యువతకు పార్టీ కండువాలు వేస్తున్న నేతలు

- వాడపల్లిలో జనసేన,టీడీపీల నుంచి 200 మంది



కొవ్వూరులో టీడీపీ నేత వీర రమణయ్యను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

కొవ్వూరు: మండలంలోని వాడపల్లి గ్రామం నుంచి జనసేన, టీడీపీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీలో చేరారు. ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్. రాజీవ్ కృష్ణ, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో సుమారు 200 మంది కొవ్వూరు వచ్చి వైఎస్సార్ సీపీలో చేరారు. మాజీ ఉప సర్పంచ్ వీరా రమణయ్య, టీడీపీ నాయకులు కొమ్మన సత్యనారాయణ, నూకల పోసి, జనసేన నుంచి పాలూరి అనిల్, వర్రే నాగూర్, దూసనపూడి జయరాజులతో పాటు సుమారు 200 మంది కార్యకర్తలు, పలువురు మహిళా కార్యకర్తలకు రాజీవ్ కృష్ణ, ఎమ్మెల్యే వెంకట్రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరే వారు అంతకు ముందు వాడపల్లి గ్రామం నుంచి తోగుమ్మి, వేములూరు మీదుగా మోటార్ సైకిళ్ల, ఆటోలతో ర్యాలీగా కొవ్వూరులో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకున్నారు. తొలుత రాజీవ్‌కృష్ణ ఆఫీసుకు చేరుకుని అక్కడి నుంచి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు వచ్చారు. పార్టీలో చేరిన వారిలో ఒకరైన వీర రమణయ్య గత మండల పరిషత్ ఎన్నికల్లో ఎంపీపీ నారాయుడిపై పోటీ చేశారు. ఉప సర్పంచ్ లంకదాసు సముద్రం, నాయకులు కరుటూరి రాంబాబు, తిగిరెడ్డి వెంకటేశ్వరరావు, పంచదార కృష్ణ, వీరా త్రిమూర్తులు, వేగిరాజు పల్లయ్య, కాయన మురళి, కొమ్మిరెడ్డి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఊనగట్లలో..

చాగల్లు: మండలంలోని ఊనగట్ల గ్రామ బీసీ ఏరియాకు చెందిన పలువురు తెలుగుదేశం యువకులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ, ఆ పార్టీ యూత్ విభాగం రీజినల్ కో-ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ భార్య రాధిక హాజరయ్యారు. టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన వారికి వారందరూ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా వెంకట్రావు, ఎంపీటీసీ ఆత్కూరి గోపీచంద్, తంకటాల శ్రీనివాస్, పిల్లి నాగరాజు, వీరవల్లి శివ, వీరవల్లి కిషోర్, తొర్లపాటి సురేష్, కొయ్యలమూడి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోనే బీసీలకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



కొవ్వూరులో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తదితరులు



నిడదవోలులో పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

కొవ్వూరు: బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాల్లోనూ అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి వెంకట్రావు, నాయకులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల ఆజా జ్యోతి,సంఘ సంస్కర్త పూలే అని ఈ సందర్భంగా వెంకట్రావు కొనియాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాజమహేంద్రవరం ఎంపీ స్థానాన్ని వైఎస్సార్ సీపీ రెండోసారి బలహీన వర్గాలకు కేటాయించిందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, పార్టీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, చాగల్లు ఎంపీపీ మట్టా వీరాస్వామి, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్క రరావు, శ్రీరామ సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు గన్నమని వీరవెంకట్రావు, వైస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, గారపాటి వెంకటకృష్ణ, కంఠమణి రమేష్, పొన్నాడ సింహాద్రి, పార్టీ చాగల్లు మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, బోడసింగి తులసి, సూర్ల నగేష్, చొప్పా అప్పలనాయుడు, గంగాధర నాగేశ్వరరావు, ముదునూరి నాగరాజు, తడికొప్పుల శ్రీనివాస్, పాకా మోహనరావు, కవల నాగేశ్వరరావు, చీలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు..

నిడదవోలు: సమ సమాజ సాధనకు పోరాడిన సామాజికవేత్త మహాత్మా జ్యోతీరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యాలయంలో గురువారం పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే ఆశయ సాధనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. అన్ని పదవుల్లో బీసీలకు 50 శాతం ప్రాధాన్యత కల్పించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, ఎమ్మెల్యే కుమారుడు వరుణ్ సాయి, కౌన్సిలర్లు కామిశెట్టి సత్యనారాయణ, గోపిరెడ్డి శ్రీనివాస్, ఉసురుమర్తి జాన్‌బాబు, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు మొదలవలస నాని, గాజుల రంగారావు, చిలకల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని నడుపల్లి గ్రామంలో గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో జ్యోతీరావు పూలే జయంతిని నిర్వహించారు. పూలే సమ సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని అటువంటి వ్యక్తి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అన్నారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు గుమ్మాపు చిత్రసేన్, బద్దా జాన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వనితకు మద్దతుగా రెండు గ్రామాల్లో ప్రచారం



అచ్చన్నపాలెంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ మండల నాయకులు

నల్లజర్ల: వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనితకు మద్దతుగా ఆ పార్టీ మండల నాయకులు గురువారం అచ్చన్నపాలెం, చీపురుగూడెం గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్ల పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా వారు ఓటర్లకు వివరించారు. అచ్చన్నపాలెంలో మంత్రి వనిత కుటుంబ సభ్యుడు ఆశీర్వాదం, మాజీ సర్పంచ్ బొప్పన సత్తిరాజు, ఎంపీటీసీ సభ్యుడు కాకర్ల రాజారావు, సొసైటీ అధ్యక్షులు కారుమంచి రమేష్, మద్దిపాటి ప్రసాద్, ముత్తిన నరేష్, గంగారావు ప్రచారంలో పాల్గొన్నారు. చీపురుగూడెం ప్రచారంలో ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చెల్లు హరిబాబు, పార్టీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, బంక అప్పారావు, పిచ్చుకుల ప్రసాద్, ఆచంట సురేష్, ముప్పిడి వెంకటరత్నం, తలంశెట్టి సోమేశ్వరరావు, గాలింకి రాంబాబు, కొరపాటి హరిప్రసాద్, భీమడోలు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



నిడదవోలులో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు, ముస్లింలు



సమిశ్రగూడెం పెద్దమసీదులో నమాజులో పాల్గొన్న ముస్లిం



దేవరపల్లి మండలం యాదవోలు మసీదుకు నమాజ్ చేసేందుకు వెళుతున్న ముస్లింలు

- ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్న ముస్లింలు
- ఖురాన్ పఠించిన మత పెద్దలు
- పేదలకు దానధర్మాలు

నిడదవోలు: రంజాన్ వేడుకలను కొవ్వూరు డివిజన్ పరిధిలో గురువారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక యర్నగూడెం రోడ్డులోని ఈద్గాలో ముస్లింలు రంజాన్ సామూహిక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. జామియా మసీదు ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని నమాజ్ చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మసీదు గురువులు అజాం రధ్వీ నమాజ్ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు ఎస్‌కే వజీరుద్దీన్, ముతవల్లి అబ్దుల్ అజీజ్, సయ్యద్ రోషన్, మత పెద్దలు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: బుధవారం రాత్రి ఆకాశంలో నెలవంక దర్శనం ఇవ్వడంతో ముస్లింలు నెల రోజులుగా సాగించిన రంజాన్ మాస కఠిన ఉపవాస దీక్షలను గురువారం విరమించారు. ఉపవాసాల అనంతరం జరుపుకునే ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సమిశ్రగూడెం పెద్దమసీదు వద్ద, తాడిమళ్ల, కోరుమామిడి, పెండ్యాల గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఖురాన్ కంఠస్థం చేసిన గురువులను కానుకలు, నూతన వస్త్రాలతో సత్కరించారు. పేదలకు దానధర్మాలు చేశారు.

దేవరపల్లి: రంజాన్ వేడుకలను ముస్లింలు గురువారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన వస్త్రాలు ధరించి బంధువులు, మిత్రులు, పలువురు రాజకీయ నాయకులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలు రంజాన్ పండుగ గురించి వివరించారు. ఆకాశంలో నెలవంక కనిపించడంతో నెల రోజుల చేసిన ఉపవాసాలను ముస్లింలు విరమించారు.

చాగల్లు: దారవరంలోని బిలాల్ మసీదులోను, చాగల్లులోని జామియా మసీదులోనూ ముస్లింలు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా దాతల దాతృత్వంతో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ వారు చాగల్లులో సేమ్యా పాయసం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ చాగల్లు ఆర్గనైజింగ్ సభ్యులు జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్, నిమ్మగడ్డ నాగు, సయ్యద్ బడేబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలోని ఉండ్రాజవరం, వేలివెన్ను, చిలకపాడు, మోర్త, చివటం తదితర మసీదుల్లో ముస్లింలు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే సూర్యారావుపాలెంలో అల్ వలద్ ఆల్సాలెహ మసీదులో ముస్లింలు ఘనంగా రంజాన్ పండుగ జరుపుకున్నారు. ఈదిల్ ఫితర్ అనే ఈ పండుగను మసీదు దగ్గరలో ఏర్పాటు చేసుకున్న ఈద్‌గాలో చేసుకున్నారు.మసీదు ప్రెసిడెంట్ షేక్ నాగూర్ మీరా తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: రంజాన్ సందర్భంగా ఇక్కడి ముస్లింలందరికీ పార్క్ ఇండియా స్వచ్ఛంద సంస్థ పుచ్చకాయలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపింది. ఆ సంస్థ ఫౌండర్ భేతాళ వీరాస్వామి, అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, నల్లజర్ల మండల శాఖ అధ్యక్షుడు ఇలియాస్ షరీఫ్, సభ్యులు దూబగుంట్ల రాజారావు, సోమిశెట్టి వెంకట్రావు, బొందల శ్రీనివాసరావు, గాలింకి హేమ కుమార్, మసీద్ ఇమామ్ షేక్ సుభానీ, రఫీ, ఆలీసాహెబ్ పాల్గొన్నారు.

పెరవలి: పెరవలి, నడుపల్లి కోట, అన్నవరప్పాడు గ్రామాల్లో ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. సాయంత్రం ఒకే ఆవరణలో ఆహారం స్వీకరించారు.

నా తండ్రికి మరోసారి అవకాశం కల్పించండి



కానూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు వరుణ్ సాయి

పెరవలి: శాసనసభ్యుడిగా గత ఐదేళ్లలో నిడదవోలు నియోజకవర్గంలో జి.శ్రీనివాస్ నాయుడు చేసిన అభివృద్ధిని పరిగణనలోకి తీసుకొని మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ఆయన కుమారుడు జి.వరుణ్ సాయి కోరారు. తండ్రికి మద్దతుగా వరుణ్‌సాయి గురువారం మండలంలోని కానూరు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.650 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు, ప్రభుత్వ భవనాలు నిర్మించారన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే మోడల్ నియోజకవర్గంగా నిడదవోలును తీర్చుదిద్దుతారని తెలిపారు. ఈ ప్రచారంలో సర్పంచ్ భావన మధు, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు కొమ్మిశెట్టి రాము, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కరుటూరి గోపి, మాజీ సర్పంచ్ అంబటి బ్రహ్మయ్య, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడుకి మద్దతుగా గురువారం ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు కలవచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి జగనన్న పాలన మళ్లీ తీసుకు రావాలని కోరారు. ప్రచారంలో జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, మాజీ ఎంపీపీ మన్యం సూరిబాబు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోనేపల్లి సుబ్బారావు, నాయకులు పాతాల ప్రసాద్, గృహ సారథులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి మేలు



ఊనగట్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ శ్రేణుల బైక్ ర్యాలీ

చాగల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఆ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ పరిశీలకుడు రాజీవ్‌కృష్ణ, ఆ పార్టీ యువజన విభాగం రీజినల్ కో-ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ అన్నారు. మండలంలోని ఊనగట్లలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచారం, బైక్ ర్యాలీ నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ భార్య గూడూరి రాధిక, ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ సభ్యురాలు గారపాటి విజయదుర్గ శ్రీనివాస్, సర్పంచ్ మట్టా వెంకట్రావు, బీసీ నాయకుడు రాధాకృష్ణ, ఎంపీటీసీ ఆత్కూరి గోపీచంద్,పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, యువజన విభాగం నాయకుడు చొటుపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.